VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
బుధవారం 29 మే 2024
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 323
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానం

# ఫోన్ ట్యాపింగ్‌పై మౌనమెందుకు ?



"ఫోన్ ట్యాపింగ్‌పై వాళ్లిద్దరూ సీబీఐ విచారణ కోరరా?: సీఎం రేవంత్‌రెడ్డి అన్నింటికీ సీబీఐ దర్యాప్తు కావాలనే భారాస నేతలు కేటీఆర్, హరీశ్‌రావు.. ఫోన్ ట్యాపింగ్‌పై మాత్రం సీబీఐ విచారణ కోరరా? అని సీఎం రేవంత్‌రెడ్డి"

- తెలంగాణలో విద్యుత్ సమస్య లేదు
- వినియోగం పెరగడంతో కొన్నిచోట్ల అవాంతరాలు
- సీఆర్ అసెంబ్లీకి వస్తే అవన్నీ చర్చిస్తాం
- మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక విరిగింది
- అది నేనే ముందే చెప్పా..
- గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచారు
- సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టాం
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్

**న్యూఢిల్లీ:** తెలంగాణలో విద్యుత్ సమస్య లేదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. విద్యుత్ వినియోగం పెరగడంతో సరఫరాలో కొన్నిచోట్ల అవాంతరాలు ఏర్పడుతోందన్నారు. పనిలోపనిగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, అక్కడి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా కీలక విషయాలను వెల్లడించారు. చీటికి మాటికీ సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు, ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని అన్నారు. ఎందుకు సీబీఐ విచారణ కోరలేదన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులకు కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చామన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయలేదని, ఆ అవసరంలేదని మాకు లేదన్నారు. ట్యాపింగ్ లాంటి వెదవ పనులు తాము చేయమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో మిగతా 2లో



2లో

## నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

- కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా



2లో

## ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జి

- రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోండి
- సీఎం రేవంత్ రాజకీయమయ పర్యటనలతో కాలం గడిపేస్తున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు

## రారెత్తిస్తున్న ఎండలు..



2లో

- భగభగమండిపోతున్న భానుడు
- దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత
- 7 రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ
- జూన్ నుంచే భారీగా వర్షాలు
- రుతుపవనాల రాకతో ముందస్తుగా వానలు
- భారత వాతావరణ శాఖ వెల్లడి

## ఆదిలాబాద్‌లో విత్తన దుకాణాల వద్ద స్వల్ప ఉద్రిక్తత



- విత్తనాల కోసం
- బారులు తీరిన రైతులు
- రైతులు పెద్దఎత్తున తరలిరావడంతో తోపులాట
- రైతులపై పోలీసులు లాఠీ చార్జ్
- రైతులపై పోలీసులు లాఠీచార్జ్ జరపలేదు: జిల్లా ఎస్పీ
- లాఠీచార్జ్‌పై హరీశ్‌రావు ఆగ్రహం
- పలు జిల్లాల్లో విత్తనాలకోసం రైతన్న కష్టాలు..
- ఆగ్రో షాపుల ముందు పడిగాపులు



**ఆదిలాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతల కష్టాలు అన్నిఇన్నీ కావు. సాగుకు నీరు లేక పంటలు ఎండిపోయాయి. పండిన ధాన్యం అమ్ముకుందామంటే మద్దతు ధర లేదు. చివరకు ఖరీఫ్ సీజన్ కోసం విత్తనాలు కొందామంటే అవి కూడా అందుబాటులో లేవు. విత్తనాల కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీలు ఝులిపించారు. ఈ ఘటనపై ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం స్పందించారు. ఆదిలాబాద్ లో పత్తి విత్తనాల కొనుగోలు కోసం దుకాణాల వద్దకు వచ్చిన రైతులను పోలీసులు అడ్డుకున్నారని, చదరగొట్టారన్నది అవాస్తవం అని అన్నారు. రైతుల బాగు కోసం ఎటువంటి అపాయం జరగకుండా, వారి క్షేమం కోసం సదుద్దేశంతో రైతులందరినీ ఒక క్రమబద్ధీకరణతో వరుస - మిగతా 2వ పేజీలో

## బెంగాల్‌లో భారీ మెజారిటీ మాదే..



2లో

- ఒడిషాలో పూర్తిగా మాదే పైచేయి
- ప్రధాని నరేంద్రమోదీ ఆశాభావం
- తీర్పులను కూడా వక్రీకరిస్తున్నారు
- తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
- అవినీతి రహిత పాలన తట్టుకోలేకపోతున్న విపక్షాలు
- బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోడీ

# మండి బిర్యానీ తిని కుటుంబమంతా ఆస్పత్రి పాలు

## షాద్‌నగర్‌లో ఫ్యామిలీ రెస్టారెంట్ ఘటన

**షాద్‌నగర్:** ఫంక్షన్, ఈవెంట్ ఏదైనా సరే.. బిర్యానీ చాలా కామన్ అయిపోయింది. పుట్టినరోజు, పెళ్లిరోజులకే కాదు.. ప్రమోషన్ వచ్చినా బిర్యానీనే.. క్రికెట్ లో ఫేవరెట్ టీమ్ గెలిచినా బిర్యానీనే. పరీక్షలు పాసైతే బిర్యానీ.. ఫెయిలైనా ఆ బాధలోనూ బిర్యానీనే తింటున్నారు. ప్రతిదానికి బిర్యానీనే తింటుండటానికి తోడు.. కుప్పలు తెప్పలుగా బిర్యానీ సెంటర్లు వెలిశాయి. నాణ్యత లేని ఆహారం, వ్యాపారంలో లాభమే ప్రధాన ధ్యేయంగా.. నిల్వ ఉంచిన, కుళ్లిన ఆహారాలను పెడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఒక కుటుంబం మండి బిర్యానీ తిని అనారోగ్యం పాలైంది. పెళ్లిరోజును సెలబ్రేట్ చేసుకునేందుకు ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఒక ఫ్యామిలీ రెస్టారెంట్ కు వెళ్లాడు. అక్కడ అందరూ మండి బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నారు. అంతా బానే ఉంది. కానీ కొద్దసేపటికే వారందరికీ వాంతులు, విరోచనాలు మొదలయ్యాయి. ఎలాగోలా ఆస్పత్రిలో చేరారు. అప్పరెడ్డిగూడా గ్రామం కావాలి నరేందర్ కుటుంబానికి ఎదురైన పరిస్థితి ఇది. మే 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బుధవారం రాత్రి 9 గంటలకు నరేందర్ తన ఫ్యామితో కలిసి షాద్ నగర్ లో ఉన్న సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ కు వెళ్లి.. ఎంచక్కా మండి బిర్యానీ తిన్నారు. అక్కడి నుంచి ఇంటికి వెళ్తుండగా.. వరుసగా ఒక్కొక్కరికి వాంతులు, విరేచనాలు మొదలయ్యాయి. వెంటనే శంషాబాద్ లో ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. నరేందర్ కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స తీసుకుంటున్నాడు. నరేందర్ సహా 8 మంది.. భార్య మంగమ్మ, దీక్షిత, తన్విక, అనిరూద్, అభిలాష్, జోష్ణ, సాయి, శ్రీకర్ లు అస్వస్థతకు గురయ్యారు. వారందరికీ చికిత్స చేసిన వైద్యులు ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలిపారు. నాణ్యత లేని ఆహారం తిన్నందునే అస్వస్థతకు

గురైనట్లు నిర్ధారించారు. బయట రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో ఆహారం తినే ముందు ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. చవక ధరకే వస్తుంది కదా అని ఎక్కడపడితే అక్కడ ఆహారం తింటే.. ఇలా ఆస్పత్రి పాలై లక్షలకు లక్షల రూపాయలు బిల్లులు కట్టాల్సిన పరిస్థితి వస్తుంది.






వేగుచుక్క
TELUGU DAILY NEWS
తెలంగాణ
2 29-5-2024

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానం సోనియాతో సీఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. సోనియాతో సమావేశం ముగిసిన వెంటనే ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రావాల్సిందిగా సోనియా గాంధీని కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాయకురాలిగా సోనియా గాంధీని అవతరణ దినోత్సవ వేడుకలకు ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు జూన్ 2న సోనియా విచ్చేస్తారని, ఆమె పర్యటన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి రాష్ట్రానికి వచ్చేందుకు ఒప్పుకున్న సోనియాగాంధీకి కాంగ్రెస్ నేతలు, తెలంగాణ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లోనే సోనియాగాంధీ చేతుల మీదుగా రాష్ట్ర గీతం జయ జయహే ను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. అలాగే.. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులందరినీ ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ వేడుకల్లో ఉద్యమకారులందరికీ సమాన గౌరవం దక్కుతుందని, ప్రజా తెలంగాణలో జరుగుతున్న మొట్టమొదటి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలని తెలిపారు.



## నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

**లక్నో:** దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పంపారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని డియోరియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహల్ మాట్లాడుతూ.. 'మనలో ప్రతి ఒక్కరూ జీవసంబంధమైన వారు. కానీ నరేంద్ర మోడీ జీవసంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోడీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ ఆయనను పంపారు' అని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా పరమాత్మ మోడీని పంపి ఉంటే ఆయన పేదలు, రైతులకు సాయపడేవారని రాహుల్ చెప్పారు. బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల సేవలో మోడీ తరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యల్ని కాషాయనేతలు విస్మరిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

## ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జి

**హైదరాబాద్:** ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి కేటీఆర్ సూచించారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపైన ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలి. రైతన్నలపైన లాఠీచార్జ్ చేసిన అధికారులపైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వ దాడులు ఇలానే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని కేటీఆర్ హెచ్చరించారు.

విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అన్న కేటీఆర్, ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా

అందుకున్నదని, కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని కేటీఆర్ విమర్శించారు. ఈరాష్ట్ర ప్రభుత్వం రైతన్నలపై చేసిన లాఠీ చార్జ్ పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రైతాంగాన్ని పట్టించుకోకపోవడం పైన కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యల పైన దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నలపైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని? రాష్ట్ర రైతన్నలకు అండగా ఉంటామని, అవసరమైతే పార్టీ తరపున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలకు పిలుపునిస్తామని కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

## బెంగాల్‌లో భారీ మెజారిటీ మాదే..

కోల్‌కతా, దేశంలో సార్వత్రిక ఎన్నికలు దాదాపు క్లయిమాక్స్‌కు చేరాయి. జూన్ ఒకటిన చివర దశ పోలింగ్ జరగనుంది. దీంతో ఏడు విడతల పోలింగ్ జరిగినట్టే. ఎన్నికల నోటిఫికేషన్ ముందు నుంచి రోజుకు రెండు సభలకు హాజరవుతున్నారు ప్రధాని నరేంద్రమోదీ. ఈ క్రమంలో పార్టీ విజయావకాశాలపై ఓ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలను వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను పరిశీలిస్తే బెంగాల్‌లో ఈసారి బీజేపీ ఎక్కువ సీట్లను గెలుచుకుంటుందన్నా రు. అక్కడ వార్ వన్ సైడ్ ఉండబోతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. ఒకప్పుడు తమ పార్టీకి అక్కడ ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాము 80 సీట్లు వరకు గెలుచుకున్నామని తెలిపారు. గత లోక్‌సభ ఎన్నికల్లో భారీగా సీట్లను గెలుచుకున్నామని వివరించారు.

**కోల్‌కతా:** తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనూకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భ్రాం÷–రతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్దాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు.

## ఫోన్ ట్యాపింగ్ పై మౌనమెందుకు ?



...చర్చించాల్సిన ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అవన్నీ చర్చిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమర్శలు, ఆరోపణలతో అధికారుల బదిలీలు జరిగాయన్నారు. తెలంగాణలో అలాంటి ఆరోపణలకు ఏమాత్రం తావులేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నిపుణులు చెప్పింది మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దాని ఆధారంగానే ముందుకు వెళ్తామన్నారు. అత్యంత పాదర్శకంగా తమ పాలన సాగుతోందన్న సీఎం రేవంత్, ఈ విషయంలో ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం లేదన్నారు. తెలంగాణ గేయానికి సంబంధించిన పనులను వేరేవాళ్లకు అప్పగించడంపై వస్తున్న విమర్శలపైనా మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ గేయానికి సంబంధించిన పనులను అందెశ్రీ అప్పగించామన్నా రు. ఎవర్ని తీసుకుంటారనేది ఆయన ఇష్టమన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం రూపకల్పన రుద్ర రాజేశంకి ఇచ్చామన్నారు. తెలంగాణ అంటే రాచరికానికి వ్యతిరేకమని, త్యాగాలు పోరాటాలు గుర్తుకు వస్తాయన్నారు. అవి గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని తెలియజేశారు. మిగతా విషయాల్లో తాను జోక్యం చేసుకోనన్నారు సీఎం. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగింది అని తాను ముందే చెప్పానని తెలిపారు. గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచారు, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టామని చెప్పారు. మరోవైపు.. రాష్ట్రంలో తన పాలన అత్యంత పారదర్శకంగా సాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం కూడా ఇవ్వడంలేదని చెప్పారు. తెలంగాణ అంటేనే రాచరికనికి వ్యతిరేకమని.. త్యాగాలు, పోరటాలు గుర్తొస్తాయన్నారు. అవే గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ గేయానికి సంగీతం సమకూర్చడం సహా మొత్తం వ్యవహారాన్ని అందెశ్రీకే అప్పగించామన్నారు. కీరవాణి వ్యవహారంతో తనకు సంబంధం లేదని.. ఎవరితో సంగీతం చేయించుకోవలనేది అందే శ్రీ నిర్ణయనికే వదిలేశామని చెప్పారు. రాజముద్ర రూపకల్పనకు బాధ్యత ఇచ్చింది ఫైన్ ఆర్ట్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆయన తెలంగాణ నిజామాబాద్ బిడ్డ అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు. రాష్ట్ర చిహ్నంలో రాచరికపు పోకడలు ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు గుర్తొస్తాయ్.. అందుకే రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నామన్నారు. కొత్త చిహ్నం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌కు, కళాకారులకు

అప్పగించామన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించామని.. ఎవరితో సంగీతం చేయించుకుంటారో తమకు సంబంధం లేదన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం అందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే పరిమితమని.. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్లపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. నివేదిక తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు.

## ఆదిలాబాద్‌లో విత్తన దుకాణాల వద్ద స్వల్ప ఉద్రిక్తత

ఏర్పాటు చేయడం కోసం పోలీసు సిబ్బంది బందోబస్తు విధులను నిర్వర్తిస్తుంటారని గ్రహించాలని ఎస్పీ తెలిపారు. దుకాణాల్లోకి దూసుకెళ్లకుండా ప్రశాంతంగా రైతులను క్రమబద్ధీకరణలో వరుస క్రమంలో విత్తనాలను సేకరించి తిరిగి వెళుతున్నారని గ్రహించాలన్నారు. ఎటువంటి ఆందోళనకర పరిస్థితులు ఆదిలాబాద్ లో ఏర్పడలేదని.. రైతులతో తీవ్ర వాగ్వాదం, తోపులాట అనేది జరగలేదన్నారు. పోలీసులు ఏ ఒక్క రైతుపై కూడా లాఠీచార్జ్ చేయడం జరగలేదని పేర్కొన్నారు. ఇలాంటి ఆందోళనకర అవాస్తవమైన, వార్తలను ప్రచురించి ప్రశాంతమైన రైతులకు ఇబ్బందికర పరిస్థితిని తీసుకురాకూడదని తెలిపారు. అవాస్తవమైన వార్తలను, ట్రోలింగ్ లను ప్రచురించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం రైతులు పడే ఇబ్బందులపై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్?సాగర్ రావ్ స్పందించారు. పత్తి విత్తనాల కోసం వచ్చిన రైతుల పైన ఎలాంటి లాఠీ ఛార్జ్ జరగలేదన్నారు. విత్తనాల కోసం భారీగా రైతులు తరలి వచ్చింది వాస్తవమేనని.. రైతులు అధైర్య పడవద్దు.. ప్రతీ రైతుకు కావాల్సిన విత్తనాలను అందిస్తామని తెలిపారు. రైతుల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని అన్నారు. ప్రతీ రైతుకు పత్తి గింజలు అందిస్తామని.. రైతులపై లాఠీ ఛార్జ్ అంటూ కావాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న ప్రచారం మాత్రమేనని ఆరోపించారు. విత్తనాల కోసం ఆందోళన పడాల్సిన పనిలేదు.. అందుబాటులో ఉన్నాయని ప్రేమ్?సాగర్ రావ్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అన్నదాతలకు కష్టాలు మొదలయ్యాయి. సాగుకు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. పండిన ధాన్యం అమ్ముకుందామంటే మద్దతు ధర లేదు. చివరకు ఖరీఫ్ సీజన్ కోసం విత్తనాలు కొందామంటే అవి కూడా అందుబాటులో లేక తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారు. విత్తనాల కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెస్తానన్న మార్పు ఇదేనా..? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీలు ఝులిపించడం దారుణం, అత్యంత బాధాకరం. సాగునీరు, కరెంటు మాత్రమే కాదు.. విత్తనాలు కూడా రైతులకు అందించలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుంది. కాంగ్రెస్ పాలనలో రైతన్న బతుకులు ఆగమయ్యాయి. ఐదు నెలల్లోనే రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చింది. అన్నదాతలపై పోలీసులు చార్జ్ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం వారికి క్షమాపణ చెప్పాలి. ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, విత్తనాలను పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి అని హరీశ్‌రావు ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. మరోవైపు నాకాలం సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. జనుము, జీలుగ విత్తనాల కోసం వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వ విత్తన పంపిణీ కేంద్రాల చుట్టూ దాతలు తిరుగుతున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో జీలుగు, జనుము విత్తనాల కోసం రైతుల కష్టాలు పడుతున్నారు. ఆగ్రో షాపుల ముందు పుల్కల్ లో ఉదయం నుండి పాస్ బుక్ జీరాక్స్ లను రైతులు లైన్ లో ఉంచారు. విత్తనాల కొరతతో గత కొన్ని రోజులగా అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. దుబ్బాకలో పత్తి విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. జనుము, జీలుగ విత్తనాల కోసం వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వ విత్తన పంపిణీ కేంద్రాల చుట్టూ దాతలు తిరుగుతున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా నిల్వలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పచ్చి కూరగాయల విత్తనాల కొరత లేదని, రైతులకు సకాలంలో విత్తనాలు అందజేస్తామని అధికారులు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి మే నెలలోనే వర్షాలు కురిశాయి. రైతులు ముందస్తుగా సాగుకు సిద్ధమవుతున్నారు. దీంతో పచ్చి కూరగాయల విత్తనాలకు గిరాకీ ఏర్పడింది. జనుము కంటే రైతులు సన్నద్ధం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.కానీ ఇతర రాష్ట్రాల నుంచి విత్తనాలు దిగుమతి


చేసుకోవడంలో జాప్యం జరుగుతోంది. దీంతో సకాలంలో విత్తనాలు అందడం లేదు. విత్తనాల కొరత లేదని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా నిల్వలు ఉండడంతో మరిన్ని విత్తనాలు దిగుమతి అవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. నాట్లు వేసేందుకు జూన్ మొదటి వారం వరకు సమయం ఉందని చెబుతున్నారు. సరైన వర్షాలు లేకుంటే పచ్చని పంటలు వేసేందుకు రైతులు తొందరపడవద్దని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

## ఠారెత్తిస్తున్న ఎండలు..

**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఒకవైపు వేడి.. ఇంకోవైపు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇక పిల్లలు, వృద్ధులు ఎండివేడిమికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పలు రాష్ట్రాల్లో భారీ స్థాయిల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో రాజధానిలో ప్రజలు హడలెత్తిపోతున్నారు. తాజా ఉష్ణోగ్రతల నేపథ్యంలో 7 రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, పంజాబ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, వెస్ట్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వచ్చే ఐదు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. విదర్భ, ఈస్ట్ ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని స్పష్టం చేసింది.విదర్భలో రాబోయే 5 రోజులు పొడి వాతావరణం ఉంటుందని.. మరి కొన్ని నగరాలు 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. విదర్భలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్‌లో 45.6 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది. గత పదేళ్లలో ఈ స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే. అకోలా, అమరావతి, యావత్మాల్‌లో ఉష్ణోగ్రతలు దాదాపు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సాధారణ రుతుపవనాలు ముందే వస్తున్నాయి.. దీని వల్ల ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖతెలిపింది. ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఐఎండీ అధికారులు చెప్పుకొచ్చారు. జూన్, సెప్టెంబర్ మధ్య దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లోని గంగా ప్రాంతం, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఈశాన్య రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని  చీఫ్ చెప్పారు. కాగా, జూన్– సెప్టెంబర్ మధ్య సగటు (ఎల్‌పీఏ)లో 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి చీఫ్ మృత్యుంజయ్ మహపాత్ర తెలిపారు. ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సహా వాయువ్య భారతదేశంలో సాధారణ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇక, వర్షాధార వ్యవసాయ రంగంలో కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇందులో రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్,



జార?ండ్, ఒడిశా రాష్ట్రాలు ఉన్నాయి.జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ మధ్య దేశం మొత్తం 87 సెంటీ మీటర్ల సగటు వర్షపాతం నమోదు అవుతుందని ఐఎండీ చీఫ్ మహాపాత్ర చెప్పారు. మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. నైరుతి రుతుపవనాలు దక్షిణ, తూర్పు మధ్య బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలకు విస్తరించాయని పేర్కొన్నారు. రాబోయే ఐదు రోజులలో రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో ఈశాన్య రాష్ట్రాలలోకి ప్రవేశించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పాడుతాయి.



# 400 సీట్లు కాదు..200 తెచ్చుకోండి చూద్దాం

**మోడీ ప్రకటనలపై ఖర్గే మండిపాటు**

**అమృత్‌సర్:** భారతీయ జనతా పార్టీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదంతో ఈసారి ఎన్నికల్లో దిగడం, ఇంతవరకూ జరిగిన ఆరు విడతల ఎన్నికలో దాదాపు లక్ష్యానికి చేరుకున్నామని క్లెయిమ్ చేసుకోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారంనాడు స్పందించారు. 400 సీట్ల క్లెయిమ్ 'బక్వాస్' అని కొట్టిపారేశారు. ఆ పార్టీకి 200 సీట్లు కూడా దాటవని చెప్పారు.అమృత్‌సర్‌లో మంగళవారంనాడు జరిగిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గుతాయని, కాంగ్రెస్, 'ఇండియా' కూటమి లబ్ది పొందుతుందని చెప్పారు. అలాంటప్పుడు 400 సీట్లకు పైగా గెలుచుకుంటామని ఏ ఆధారంతో వాళ్లు (బీజేపీ) చెబుతున్నారని ప్రశ్నించారు.

'మీరు (సీట్లు) తగ్గుతూ మేము పెరుగుతున్నాం.

400 సీట్లు మాట మరిచిపోండి. అదంతా నాన్సెన్స్. మీరు కనీసం ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయలేరు. మీకు 200 సీట్లకు మించి రావు' అని ఖర్గే స్పష్టం చేశారు.



# నిజామాబాద్ జిల్లా యువకుడి బరితెగింపు

**స్కానింగ్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు**

**న్యూడ్ ఫోటోలతో ఆపరేటర్ బెదిరింపు**

**తన మాట వినకుంటే సోషల్ మీడియాలోకి ఫోటోలు**

**బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు**

**రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు**

**నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ బరి తెగించారు. స్కానింగ్ సెంటర్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు చేయడం మొదలు పెట్టాడు. స్కానింగ్ కు వచ్చే మహిళలు, యువతుల న్యుడ్ ఫోటోలు, వీడియోలను వారి తెలియకుండా చిత్రీకరించేవాడు. అతని కామానికి పసిగట్టలేని మహిళలు, యువతులు స్కానింగ్ చేస్తున్నాడు అనుకునేవారు. డాక్టర్ స్కానింగ్ రాసాడు.. స్కానింగ్ సెంటర్ కు వెళ్లామా.. తీసుకున్నామా.. వైద్యుడి దగ్గర చెకప్ చేయించుకుని మందులు తీసుకుందామా.. అనే అలోచనలోనే ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ చేసి, స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ తన వికృత బుద్దిని చూపించుకున్నాడు. యువతుల, మహిళల న్యూడ్ ఫోటోలు తీసి వారికి చూపించడం మొదలు పెట్టాడు. దీంతో భయంతో మహిళలు అతని వద్దకు వెళ్లేవారిపై తన కామాన్ని తీర్చుకునేవాడు. అలా కొద్దిరోజులుగా తన వ్యవహారం కొనసాగించాడు.తన మాట వినకుంటే వారి సోషల్ మీడియా లో వైరల్ గా ఫోటోలు పెట్టి ఇంకా వీడియోలు కూడా వున్నాయంటూ బెదిరించేవాడు. అయితే ఓ మహిళకు ఫోన్ ఇతని వద్దనుంచి ఫోన్ కాల్ వచ్చింది. నీ ఫోన్ చెక్ చేస్కో అంటూ మాట్లాడాడు. తన ఫోన్ చెక్ చేసుకున్న మహిళ షాక్ కు గురైంది. తన న్యూడ్ ఫోటోలు రావడంతో భయాందోళనకు గురైంది. అయితే మళ్లీ స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ నుంచి కాల్ రావడం ఆమెను తను చెప్పినట్లు చేయాలని బెదిరించాడు. ఈ విషయం ఎవరికి చెప్పకూడదని చెప్తే వీడియోలు కూడా బయట పెడతానని చెప్పాడు. అయితే బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ గా మారడంతో న్యూడ్ ఫోటో ల చిత్రీకరణ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్కానింగ్ సెంటర్ కు నోటీసు లు జారీ చేశారు. వివరణ ఇవ్వాలని జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవహారం నిజామాబాద్ లో చర్చకు దారితీసింది. స్కానింగ్ సెంటర్లకు వెళ్లాలంటే మహిళలు, యువతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలోని మొత్తం 13 సీట్లను ఇవ్వండి
## పంజాబ్ ప్రజలకు కేజ్రీవాల్ విజ్ఞప్తి



**జలంధర్:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం నాడు పంజాబ్ ప్రజలకు రాష్ట్రంలోని మొత్తం 13 సీట్లను ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. అప్పుడే రాష్ట్రం విషయాలు లోక్‌సభలో ప్రతిధ్వనిస్తాయని ఆయన మాట్లాడారు. ఇకపోతే పంజాబ్ లోని మొత్తం 13 పార్లమెంట్ స్థానాలకు జూన్ 1న ఎన్నికలు జరగనున్నాయి. లూథియానా నగరంలో పార్టీ ఆప్ అభ్యర్థి అశోక్ పరాశర్ పప్పి కోసం ప్రచారం చేస్తున్న కేజ్రీవాల్ మాట్లాడుతూ., ఏడాది క్రితం తాను, అతని పంజాబ్ కౌంటర్ భగవంత్ మాన్ అమృత్‌సర్, జలంధర్, లూథియానా, మొహాలీలోని వ్యాపారులతో అనేక సమావేశాలు నిర్వహించారని చెప్పారు. తమ పార్టీ ప్రభుత్వం ఏర్పడక ముందు పంజాబ్ లో వ్యాపార, పరిశ్రమల పరిస్థితి మరీ దారుణంగా ఉందని తెలుపుతూ., పరిశ్రమలు పంజాబ్ ను వదిలి మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ లతోపాటు చుట్టుపక్కల రాష్ట్రాలకు వెళ్తున్నాయని ఆయన అన్నారు.గత రెండేళ్లలో., పరిశ్రమలు పంజాబ్‌ను విడిచిపెట్టే ధోరణి ఆగిపోయిందని., పంజాబ్‌కు కొత్త పరిశ్రమలు వస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. మన ప్రభుత్వ హయాంలో పంజాబ్ కు రూ.56,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. విదేశీ కంపెనీలు కూడా ఇప్పుడు ఇక్కడ పరిశ్రమల కోసం భూములు కొనుగోలు చేస్తున్నాయి. జంషెడ్‌పూర్ తర్వాత, టాటా స్టీల్ యొక్క అతిపెద్ద ప్లాంట్ ఇప్పుడు పంజాబ్ లో ఏర్పాటు చేయబడుతోందని కేజ్రీవాల్ తెలిపారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**కొండగట్టు,:** కొండగట్టులో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఆంజనేయస్వామికి ప్రీతికరమైన రోజు మంగళవారం. అలాగే వేసవి సెలవు రావడంతోపాటు హనుమాన్ జయంతికి ముందే స్వామి వారి భక్తులు దీక్షలు విరమిస్తున్నారు. దీంతో కొండగట్టు ఆలయం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. ఆ క్రమంలో భక్తులతో క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయాయి. భక్తుల జై శ్రీరామ నినాదాలతో కొండగట్టు ప్రాంతం మార్మోగుతుంది. ఇక భక్తుల రద్దీతో కొండగట్టులో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు భక్తుల రద్దీ దృష్ట్యా బుధవారం నుంచి ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు దేవాలయం అధికారులు వెల్లడించారు.

భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.







# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు**

**బాకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తదితరుల నివాళి**

**హైదరాబాద్,:** దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని.. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుందన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి.. ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రాలప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహనరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

**మూడ్రోజుల వేడుకలకు కెసిఆర్ ఆదేశాలు**

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడికక్కడ పాల్గొనాలని సూచించారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితం

**నివాళి సందర్భంగా చిరంజీవి పోస్ట్**

**హైదరాబాద్:** లెజెండ్ నందమూరి తారక రామారావుకు అత్యున్నత పురస్కారం రావాలని మెగాస్టార్ చిరంజీవి ఆకాక్షించారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్‌ను స్మరించుకున్నారు చిరంజీవి. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ముఖ్యంగా ఎన్టీఆర్‌ను 'భారతరత్న' పురస్కారంతో గౌరవించాలని మరోమారు చిరంజీవి ఈ ట్వీట్‌లో పేర్కొనడం విశేషం. ఎందుకంటే, ఇంతకుముందు పలుమార్లు కూడా ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తనకు పద్మవిభూషణ్ వచ్చిన సందర్భంలోనూ ఎన్టీఆర్ పేరు ప్రస్తావించి, ఆయనకు 'భారతరత్న'తో గౌరవించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 'కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావుగారిని ఈ రోజు గుర్తుచేసుకుంటూ, వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాను. తెలుగు వారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నాను..' అంటూ చిరంజీవి పేర్కొన్నారు. చిరంజీవి చేసిన ఈ పోస్ట్‌కు నెటిజన్లు కూడా రియాక్ట్ అవుతున్నారు. చిరంజీవిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. చిరంజీవ అనే కాదు కానీ.. ఎప్పటి నుండో ఈ కోరిక తెలుగు తమ్ముళ్లకు మిగిలిపోయింది.

# తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు

**ఇక్కడ రాచరిక వ్యవస్థకు తావు లేనేలేదు**

**తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నం**

**రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత**

**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి**

**న్యూఢిల్లీ:** తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్ఫురించేలా తెలంగాణ చిహ్నం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు. ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని, గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టమని చెప్పారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ టాపింగ్‌పై సమీక్ష జరపలేదన్నారు. ఫోన్ టాపింగ్ అంశం అధికారులు చూసుకుంటు న్నారని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, అన్నింటిపై సీబీఐ విచారణ అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఫోన్ టాపింగ్‌పై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు చేయనని స్పష్టం చేశారు. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఫామ్ హౌస్‌లో ఉన్నాయో.. ఇంకా ఎక్కడ ఉన్నాయో విచారణ అధికారులు తేల్చాలని ముఖ్యమంత్రి అన్నారు.


÷ూష్ట్రంలో విద్యుత్ సమస్య, కోతలు లేవని, కొన్ని చోట్ల వర్షాల కారణంగా సదుపాయాలలో అవంతరాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పక్క రాష్ట్రంలో పోలీసు అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఎన్నికలు జరిగాయని, స్వేచ్ఛాయుత వాతావరణంలో రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదన్నారు. కాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ అవతరణ దినోత్సవం కార్యక్రమానికి హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి ఆహ్వానం పంపించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఈ కేసుపై ఇంకా ఎలాంటి రివ్యూ చేయలేదన్నారు. ఇటు మేడిగడ్డపై జ్యుడిషీయల్ విచారణ నివేదిక తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు చర్చించేది ఉందని చెప్పారు. కాళేశ్వరం కరెంటు బిల్లులు అన్ని సముద్రం లో వదిలిన నీళ్లల్లాంటివని విమర్శించారు. 52 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని చెప్పారు.తెలంగాణ లో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆత్మ, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా రాష్ట్ర అధికారిక చిహ్నం తయారవుతోందన్నారు. అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను ఆయన పరిశీలించారు. తుది నమూనా ఎలా రావాలన్న అంశంపై సూచనలు చేశారు.

# గుణశేఖర్ కొత్త సినిమా యుఫోరియా !




గత సంవత్సరం 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమా తీసిన గుణశేఖర్ ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు ఇంకొక సినిమా అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా పేరు 'యుఫోరియా' అని పెట్టారు, చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుంది అని కూడా ప్రకటించారు. అయితే ఈ సినిమా గురించిన ఇంకెటువంటి వివరాలు చెప్పలేదు. దర్శకుడు గుణశేఖర్ అంటే మామూలుగా వైవిధ్యమైన సినిమాలు తీస్తారు అని ప్రతీతి. 2015లో 'రుద్రమదేవి' అనే ఒక చారిత్రాత్మక సినిమా తీసిన గుణశేఖర్ చాలా కాలంపాటు ఎటువంటి సినిమాలు చెయ్యలేదు. సుమారు ఎనిమిదేళ్ల తరువాత 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమాతో గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సమంత ఇందులో ప్రధాన పాత్ర అయిన శకుంతలగా కనిపించగా, దేవ్ మోహన్ అనే మలయాళం నటుడు దుష్యంతుడుగా వేశారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించారు, ఈ సినిమా ఫ్లాప్ తో చాలా నష్టపోయారు అని కూడా అంటారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలైంది. ఎంతటి పరాజయం అంటే, ఉదయం ఆట పడ్డాక, చాలా చోట్ల సాయంత్రానికి ఈ సినిమా చాలా సినిమా హాల్స్ లో తీసేసారు. అంతటి ఘోరంగా విఫలం అయింది ఈ సినిమా. ఇప్పుడు మళ్ళీ గుణశేఖర్ తన గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నీలిమ గుణ నిర్మాతగా ఈ 'యూఫోరియా' అనే సినిమా ప్రకటించారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి అని ఆ ప్రకటనలో చెప్పారు. సినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# బచ్చలమల్లిగా అల్లరి నరేశ్



'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ÷ట్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. 'సీతా రామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా.. 'మానాడు, రంగం, మట్టి కుస్తి' చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. ప్రస్తుతం ఈ సినిమా ఆర్‌ఎఫ్‌సిలో వేసిన సెట్‌లో హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్ తాలుకూ సన్నివేశాలను చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు.



# చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా

దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు గో÷-డలెన వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌లను తీసుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషాచావ్లా, మీనాక్షి చౌదరి కూడా ఉన్నట్లు టాక్. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కల్కి అప్డేట్...

## మోడ్రన్ లక్ష్మిదేవి పద్మ



ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో రూపొందుతున్న కల్కి 2898 ఏడీ సినిమా పై అంచనాలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. ఇటీవల బుజ్జీ ని పరిచయం చేయడం ద్వారా అంచనాలు మరింతగా పెంచారు. ఆకాశమే హద్దు అన్నట్లుగా పెరుగుతున్న అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు.కల్కి లో ప్రభాస్ ను భైరవ గా చూడబోతున్నాం. ఇక అమితాబచ్చన్ ను అశ్వత్థామ పాత్రలో చూపించబోతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అధికారికంగా రివీల్ చేయడం జరిగింది. ఇతర పాత్రల పేర్లు ఏంటి, వారు ఎలా ఉండబోతున్నారు అనే విషయమై సస్పెన్స్ నెలకొంది.ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునేను హీరోయిన్‌గా నటింపజేయడం జరిగింది. ఆమె కు సంబంధించిన లుక్ ను ఇప్పటికే రివీల్ చేశారు. అయితే ఆమె పాత్ర పేరు విషయంలో మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది.ప్రస్తుతం కల్కి లో దీపిక పదుకునే యొక్క పాత్ర మరియు ఆమె పేరుకు సంబంధించిన విషయాలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో దీపికా పదుకునేను పునర్జన్మ పొందిన లక్ష్మిదేవి పాత్రలో చూడబోతున్నామట. అంటే మోడ్రన్ లక్ష్మి దేవిని పద్మ అనే పేరుతో కల్కి లో దర్శకుడు చూపించబోతున్నాడు.ప్రభాస్ మరియు దీపిక పదుకునేల మధ్య ఉండే సంబంధం, ఇద్దరి కాంబో సన్నివేశాలు ఎలా ఉంటాయి అనేది ప్రతి ఒక్కరికి ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాను జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.కల్కి సినిమాలో యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ ప్రధానమైన పాత్రలో కనిపించబోతున్నాడు. దుల్కర్ సల్మాన్, దిశా పటానీతో పాటు ఇంకా ఎంతో మంది స్టార్స్ ఈ సినిమాలో కనిపించబోతున్నారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమా హాలీవుడ్ లో సైతం విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారురూ.700 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను రూపొందించారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రూ.1500 కోట్ల నుంచి రూ.2000 కోట్ల వరకు వసూళ్లు చేస్తుందనే నమ్మకంను యూనిట్ సభ్యులతో పాటు ప్రభాస్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ కి ఉన్న స్టామినా నేపథ్యంలో కల్కి వసూళ్ల పై అందరిలో ఆసక్తి నెలకొంది.



# అతడితో రష్మిక దెబ్బకి మెంటల్ ఎక్కిపోవాలి!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న క్రేజ్ మామూలుగా లేదిప్పుడు. పాన్ ఇండియా లో అమ్మడు వెలిగిపోతుంది. పుష్ప-2 తర్వాత అమ్మడు ఇంకే స్థాయికి చేరిపోతుందో? అన్న అంచనాలున్నాయి. ఇప్పటికే లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు కూడా సైన్ చేస్తోంది. అటు హీరోయిన్ గా..ఇటు ఉమెన్ సెంట్రిక్ చిత్రాలతో వెలిగిపోతుంది. బాలీవుడ్ లోనూ మంచి అవకాశాలు వస్తున్నాయి. యానిమల్ క్రేజ్ తో బడా నిర్మాణ సంస్థలే అమ్మడి కోసం వెయిట్ చేస్తున్నాయి.అయినా రష్మిక మాత్రం టాలీవుడ్ ని వదలడం లేదు. బాలీవుడ్ కి వెళ్లినా మనసంతా టాలీవుడ్ పైనే కనిపిస్తుంది. పిలిస్తే పరిగెట్టుకుని సినిమా వేడుకల్లో పాల్గొంటుంది. అందులోనూ విజయ్ దేవరకొండ తమ్ముడు సినిమాల కోసమైతే అన్న దగ్గర లేకపోయినా రష్మిక మాత్రం అన్నీ తానై అన్నంతగా వ్యవరిస్తుంది. రష్మిక క్రేజ్ తోనే ఆనంద్ దేవరకొండ సినిమాలు మార్కెట్ లోకి వెళ్లిపోతున్నాయి. గం గం గణేషా ప్రీ రిలీజ్ వేడుకలో కూడా పాల్గొన్న సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా అమ్మడు బేబి డైరెక్టర్ సాయి రాజేష్ తో పనిచేయాలని ఉంది అన్న ఆసక్తిని వెల్లడించింది. తాను పనిచేయాలనుకుంటోన్న దర్శకుల్లో సాయి రాజేష్ కూడా ఒకరు అని తెలిపింది. అయితే ఆ పాత్ర చాలా యూనిక్ గా ఉండాలన్నారు. ఓ మెంటల్ క్యారెక్టర్ లా తన పాత్ర ని రాజేష్ డిజైన్ చేయాలన్నారు. అంటే రష్మిక అతడి డైరెక్షన్ లో ఎంత రఫ్ రోల్ పోషించాలనుకుంటోందో అర్థం చేసుకోవచ్చు . ఆ మెంటల్ పాత్రతో ప్రేక్షకులకు కూడా మెంటల్ ఎక్కించేలా ఉండాలి.రాజేష్ అంతటి ఘనా పాటే. బేబి సినిమాతో తెలుగమ్మాయి వైష్ణవిని స్టార్ గా నిలబెడ్డాడు. తనలో బోల్డ్ యాంగిల్ ని తట్టి లేపడంతో అమ్మడు వాయు వేగంతో కుర్రాళ్లకు దూసుకుపోయింది. ఆ సినిమా చూసి రష్మిక కూడా సర్ ప్రైజ్ అయిందని ఆమె మాటల్ని బట్టి తెలుస్తోంది. రష్మిక లాంటి స్టార్ హీరోయిన్ దొరికి..దర్శకుడికి అన్ని రకాలుగా లిబర్టీస్ కల్పిస్తే సాయి రాజేష్ చెలరేగిపోతాడు. బేబిని మించి ఐటం బాంబ్ లా కుర్రాళ్లలోకు దూసుకుపోగలే పాత్ర రాయగలడు. రష్మిక అందుకు సంసిద్ధంగానే ఉంది. రాజేష్ కూడా అలాంటి మెంటల్ ఎక్కించే పాత్ర సృష్టిస్తే సరి.

# కృతిశెట్టితో కలసి.. మనమే అంటున్న శర్వానంద్

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ జీ35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బిగెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన చినీసటె క్షొ ఓజీనిజీప৷÷ూ వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు 36,రజీసలిజీ 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. రజీసలిజీ 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.

